మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA


మంగళవారం TUESDAY 1.4.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 10+4 Pages: 10+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 296 ‖ వెల (Price) రూ.6.50 | చవితి

మంగళవారం, సూర్యోదయం: 6-11, సూర్యాస్తమయం: 6-29. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత ఋతువు చైత్ర మాసం శుక్ల పక్షం తిథి: చవితి రాత్రి 2-33 వరకు. నక్షత్రం: భరణి పగలు 11-06 వరకు. వర్జ్యం: రాత్రి 9-53 నుంచి రాత్రి 11-20 వరకు. రాహుకాలం: పగలు 3-24 నుంచి సాయంత్రం 4-56 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-39 నుంచి ఉదయం 9-28 వరకు, పునర్ దుర్ముహూర్తం: రాత్రి 11-09 నుంచి రాత్రి 11-56 వరకు. అమృతకాలం: ఉదయం 6-50 నుంచి ఉదయం 8-15 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


## మినిమం బ్యాలెన్స్ తప్పనిసరి



బ్యాంకు ఖాతాలో కనీస మొత్తం ఉండాల్సిందే

నేటి నుంచి యూపీఐ కొత్త నిబంధనలు

› 9

నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

హఠాత్తుగా, ఆకస్మిక యుద్ధ ప్రకటన చేసినట్టు
అర్ధరాత్రి శత్రుదేశంపై మెరుపుదాడికి దిగినట్టు..
శత్రుశిబిరంపైకి డజన్లకొద్దీ యుద్ధట్యాంకులను తోలినట్టు..
తెల్లారితే విజయం దక్కదేమోనని ఆదుర్దా పడినట్టు..
పచ్చని మొక్కను ఇనుపబూట్లతో కర్కశంగా నలిపేసినట్టు..

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఆకుపచ్చని అడవిమీదికి బుల్డోజర్లతో విరుచుకుపడుతున్నది ప్రభుత్వం. బీభత్సకాండను కొనసాగిస్తున్నది. ఒకవైపు విద్యార్థుల పిటిషన్ కోర్టులో విచారణకు రాకముందే.. అడవినంతా తుడిచేయాలని తహతహలాడుతున్నది. 50 జేసీబీలు, 500 మంది పోలీసులను పెట్టి రాత్రీ పగలూ తేడా లేకుండా విధ్వంసాన్ని కొనసాగిస్తున్నది ప్రభుత్వం. ఇది సర్కారు కారుచిచ్చు! ఇది వర్సిటీపై గొడ్డలి వేటు!


**కంచె గచ్చిబౌలిలో కంచే చేనుమేస్తే.. కాపాడేదెవరు?**

మొన్న లగచర్ల.. నిన్న మూసీ.. ఇప్పుడు హెచ్‌సీయూ! భూములపై రేవంత్ ప్రభుత్వం మొదటి నుంచీ దాగుడుమూతలు ఆడుతున్నది. నిజాలను దాస్తూ.. అబద్ధాలను వండివారుస్తున్నది. యూనివర్సిటీలో చెరువే లేదన్నరు. కానీ కళకళలాడుతున్న చెరువు కనిపిస్తున్నది. జంతుజాలం, అరుదైన వృక్ష జాతులేవీ లేవన్నరు. కానీ, మందలుగా జింకలు కనిపిస్తున్నయ్. నెమళ్ల అరుపులు వినిపిస్తున్నయ్. యంత్రభూతం పదఘట్టన కింద పడి నలిగిన ఓ జింక కళేబరమూ బయటపడింది! 'గ్రీన్ లంగ్స్ ఆఫ్ హైదరాబాద్'ను జేసీబీలు ఛిద్రం చేస్తుంటే.. పశుపక్ష్యాదులు ప్రాణభయంతో చేస్తున్న అరుపులతో పరిసరాలన్నీ దద్దరిల్లుతున్నయ్. విద్యార్థుల ప్రతిఘటన నినాదాలూ ప్రతిధ్వనిస్తున్నయ్.

**ఆ అరణ్యరోదన వినపడనిది ఒక్క ప్రభుత్వానికే!**



హెచ్‌సీయూ భూములపైకి దండెత్తిన బుల్డోజర్లు




ఆదివారం ఉదయం నుంచే హెచ్‌సీయూ యుద్ధవాతావరణాన్ని తలపిస్తున్నది. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఉగాది రోజు 50 జేసీబీలను రంగంలోకి దింపింది. టీజీఐఐసీ ఆధ్వర్యంలో అధికారులు, పోలీసుల సమక్షంలో రాత్రింబవళ్లు అడవిని చదును చేస్తున్నారు. విద్యార్థులు, ప్రజాసంఘాలు, ప్రతిపక్షాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్న నేపథ్యంలో అడవిని చదును చేసేందుకు సర్కారు ఆగమేఘాలపై చర్యలు తీసుకుంటున్నది. సోమవారం రాత్రి మరో 400 జేసీబీలను టీజీఐఐసీ తీసుకొచ్చింది. అరుదైన జంతు, వృక్ష సంపద కలిగిన అందమైన ప్రాంతాన్ని నలువైపులా చుట్టుముడుతున్న జేసీబీలు అడవిని నామరూపాల్లేకుండా చేస్తున్నాయి. అడవిని మైదానంగా మార్చి, కార్పొరేట్లకు వేలంలో కట్టబెట్టేందుకు సీఎం రేవంత్‌రెడ్డి అత్యుత్సాహం ఎందుకు ప్రదర్శిస్తున్నారని విద్యార్థి నేతలు మండిపడుతున్నారు.

# కాంగ్రెస్ గ్రీన్ హంట్

దేశ, విదేశాల విద్యార్థులు చదివే యూనివర్సిటీ క్యాంపస్‌ను పోలీస్ క్యాంప్‌ను చేసేసింది ప్రభుత్వం. విశ్వవిద్యాలయ పెద్దల అనుమతి లేకుండానే వందలాదిమంది ఖాకీలతో విద్యార్థులపై విరుచుకుపడుతున్నది. ప్రశ్నించిన వారిని అరెస్టు చేస్తున్నది. అడ్డుకునేవారిపై లాఠీలు ఝుళిపిస్తున్నది.

రోహిత్ వేముల ఆత్మహత్య చేసుకున్నప్పుడు కాంగ్రెస్ యువనేత రాహుల్ వచ్చి తన రాజకీయ విమర్శలకు వేదికగా చేసుకున్నది ఈ హెచ్‌సీయూనే! ఇందిరమ్మ ఇచ్చిన భూముల్ని గుంజుకుని, అమ్ముకుంటానని తమ ప్రభుత్వమే చెప్తున్నా.. ఆ ఇందిర మనుమడు ఇదేందని అడగడం లేదు.

ముఖ్యమంత్రి చెప్పినట్టు అక్కడ గుంటనక్కలున్నయ్!
గుట్టలను మింగే గుంటనక్కలున్నయ్!
గుంట భూమినీ వదలని గుంటనక్కలున్నయ్!
ఆ గుట్టును ఇప్పుడు రట్టు చేస్తున్నరు విద్యార్థులు!

**1969 తెలంగాణ ఉద్యమ ఫలితం.. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ. హెచ్‌సీయూకి ఇది స్వర్ణోత్సవ సంవత్సరం. బంగారుకాంతితో విశ్వవిద్యాలయం కొత్త వెలుగులు విరజిమ్మే వేళ.. 'ప్రజాపాలన' బుల్డోజర్లు ఆకుపచ్చని క్యాంపస్‌ను తూట్లుపొడుస్తున్నయ్! ఇది ధ్వంసరచన! ఇది విధ్వంస యోచన!**

## బుల్డోజర్లు, పోలీసులతో విరుచుకుపడిన ప్రభుత్వం

- యూనివర్సిటీ భూముల్లో హరిత హననం
- నేల మట్టమవుతున్న వేల వృక్షాలు, పొదలు
- బిక్కుబిక్కుమంటూ జంతుజాలం పరుగులు
- విద్యార్థుల నిరసనతో అట్టుడుకుతున్న క్యాంపస్
- రేవంత్ సర్కారు తీరుపై దేశవ్యాప్తంగా విమర్శలు

హైదరాబాద్ సిటీబ్యూరో, మార్చి 31(నమస్తే తెలంగాణ) : బుల్డోజర్ల హోరు.. విద్యార్థుల నిరసనల జోరుతో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ(హెచ్‌సీయూ) అట్టుడుకుతున్నది. పదుల సంఖ్యలో జేసీబీలు, వందలాది మంది పోలీసుల బందోబస్తుతో హెచ్‌సీయూ పరిధిలోని 400 ఎకరాల భూమి నిండిపోయింది. ఇప్పటివరకు పచ్చగా కనిపించిన ఆ ప్రాంతం › 2వ పేజీలో

## ఆ భూమి హెచ్‌సీయూదే

**సాక్ష్యం-1:** చంద్రబాబు కన్నుపడ్డప్పుడే విద్యార్థుల ఆందోళన.. వర్సిటీది కాకుంటే ఆందోళన ఎందుకు చేస్తరు?

**సాక్ష్యం-2:** ఆ భూమికి బదులుగా వేరే భూమి ఇస్తానన్న బాబు. అంటే ఈ భూమి వర్సిటీదేనని ఒప్పుకున్నట్టేకదా!

**సాక్ష్యం-3:** ఆ భూమిలోని జింకలు, రాళ్లు, పక్షులే హెచ్‌సీయూ అధికారిక వెబ్‌సైట్‌లో చిహ్నాలు. అనుబంధానికి ఇంతకుమించి ఇంకేం కావాలి? › 3

- సెల్ఫ్‌గోల్ చేసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- 400 ఎకరాలకు బదులు గోపన్‌పల్లి తండాలో 397 ఎకరాలు ఇచ్చినట్టు డాక్యుమెంట్ల లీకులు
- చంద్రబాబు హయాంలో ప్రైవేట్‌కు అప్పగింత
- విద్యార్థుల ఆందోళనతో వేరేచోట కేటాయింపు
- సర్వే చేయకున్నా ప్రకటనలిచ్చిన టీజీఐఐసీ
- రిజిస్ట్రార్ ప్రకటనతో సర్కారు తీరు బట్టబయలు



సోమవారం సాయంత్రం తెలంగాణ భవన్‌కు వచ్చిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి నేతలతో కలిసి మీడియాతో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, నేతలు జగదీశ్‌రెడ్డి, దాసోజు శ్రవణ్, గెల్లు శ్రీనివాస్ తదితరులు

## భూమి సర్కారుదే ఐతే అర్ధరాత్రి దుర్మార్గమెందుకు?

హెచ్‌సీయూపై దౌర్జన్యం.. విద్యార్థులపై దాష్టీకం.. భూరక్షణ పోరాటంపై రేవంత్ సర్కారు దుశ్శాసన పర్వం

ముంబై, ఛత్తీస్‌గఢ్ అడవులపై గగ్గోలు పెట్టిన రాహుల్‌కు పశ్చిమ హైదరాబాద్ నాశనమైనా ఫర్వాలేదా? › 3

ఫ్యూచర్ సిటీలో 15 వేల ఎకరాలను సేకరించామన్నరు.. మరి హెచ్‌సీయూ 400 ఎకరాలపై ఎందుకు కన్ను?

హెచ్‌సీయూ విద్యార్థుల తెగువకు సెల్యూట్: కేటీఆర్.. ఉద్యమానికి బీఆర్‌ఎస్ అండగా ఉంటుందని భరోసా

## ఎన్‌కౌంటర్‌లో సీనియర్ మావోయిస్టు రేణుక మృతి

ముగిసిన 29 ఏండ్ల ఉద్యమ ప్రస్థానం

కేంద్ర కమిటీ సభ్యుడు శాఖమూరికి భార్య

ఆమె స్వస్థలం జనగామ జిల్లా కడవెండి › 7

## ఔటర్‌పై టోల్ చార్జీలు పెంపు

నేటి నుంచి అమల్లోకి › 6

## రాష్ట్రంలో 4 రోజులు వడగండ్ల వానలు

ఎల్లో, ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ › 7


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN

Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
| --- | --- | --- |
| ₹ 66 | 146 | 244 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 168 | 277 |

Conditions Apply.

Issued in the interest of consumers


# బీజేపీ గ్రాఫ్ డౌన్!

- లోక్‌సభ ఎన్నికల తర్వాత క్రమంగా వాడిపోతున్న కమలం పార్టీ
- దేశవ్యాప్తంగా పాపులారిటీని కోల్పోతున్న ప్రధానమంత్రి మోదీ
- ఎన్నికల హామీలను నిలబెట్టుకోవడంలో మోదీ సర్కారు ఫెయిల్
- క్షేత్రస్థాయి పరిస్థితిపై కుండబద్దలు కొట్టిన ఏఐ చాట్‌బాట్ 'గ్రోక్'
- విధానపరమైన నిర్ణయాలతో దేశ ఆర్థికరంగం కుదేలని జవాబు
- విభజన రాజకీయాలతో ప్రజావ్యతిరేకత పెరుగుతున్నదన్న గ్రోక్




న్యూఢిల్లీ, మార్చి 31: అబద్ధపు ప్రచారాలతో ఇంతకాలం అందర్నీ మభ్యపెట్టిన కమలదళం అసత్యాల కోట బద్దలవుతున్నది. దేశంలోనే అతి పెద్ద పార్టీగా చెప్పుకొనే బీజేపీ గ్రాఫ్ క్షేత్రస్థాయిలో అంతకంతకు దిగజారిపోతున్నది. లోక్‌సభ ఎన్నికల్లో మిత్రపక్షాల సాయంతో మూడోసారి గద్దెనెక్కిన ప్రధాని నరేంద్రమోదీ పాపులారిటీ కూడా అదే రీతిలో రోజురోజుకు పడిపోతున్నది. ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో మోదీ ఘోరంగా విఫలమయ్యారు. ఈ మేరకు ఎలాన్ మస్క్‌కు చెందిన ఏఐ చాట్‌బాట్ 'గ్రోక్' కుండబద్దలు కొట్టింది. అయితే, ప్రస్తుత వాస్తవ పరిస్థితులు, 'గ్రోక్' బయటపెడుతున్న నిజాలు ప్రధాని మోదీ సహ బీజేపీ నాయకులందరికీ మింగుడుపడటం లేదు. కాగా 'గ్రోక్' ఇచ్చిన సమాధానాలు వాస్తవాలేనని, దాంట్లో తప్పుబట్టడానికి ఏమీ లేదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రధాని మోదీ, బీజేపీకి సంబంధించి నెటిజన్లు అడిగిన ప్రశ్నలకు 'గ్రోక్' సూటిగా › 5వ పేజీలో



## గుడికి వెళ్తే.. గ్యాంగ్‌రేప్

- బంధువులతో కలిసి దైవదర్శనం కోసం వచ్చిన వివాహిత
- రాత్రివేళ బహిర్భూమికి వెళ్లినప్పుడు 8 మంది లైంగికదాడి
- రాత్రంతా అఘాయిత్యం.. వెతుకుతూ వచ్చిన వ్యక్తిపైనా దాడి
- పోలీసుల అదుపులో ఏడుగురు.. పరారీలో ఓ యువకుడు
- నాగర్‌కర్నూల్ జిల్లా ఊర్కొండపేటలో అమానుష ఘటన

ఊర్కొండ, మార్చి 31 : దైవ దర్శనానికి వచ్చిన వివాహితపై ఎనిమిది మంది యువకులు మద్యం మత్తులో రాత్రంతా సామూహిక లైంగిక దాడికి పాల్పడ్డారు. మహిళ కోసం వచ్చిన బంధువుపై దాడి చేసి అక్కడే కట్టేశారు. స్పృహ కోల్పోయిన మహిళకు తెల్లవారుజామున మెలకువ రాగా, పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ అమానవీయ ఘటన నాగర్‌కర్నూల్ జిల్లాలోని › 5వ పేజీలో

# గులాబీ సభ కోసం కూలి పనికి!



సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం లక్ష్మీపూర్‌లో మక్క చేనులో కూలి పని చేస్తున్న బీఆర్‌ఎస్ మహిళా నాయకులు

**బీఆర్‌ఎస్ రజతోత్సవ సభ కోసం పొలం పనులకు!**

- మా దారి ఖర్చులు మేమే పెట్టుకుంటం
- నీళ్లిచ్చిన కేసీఆర్ సార్‌కు అండగా నిలుస్తం
- సిద్దిపేటలో మహిళల వినూత్న కార్యక్రమం
- లక్ష్మీపూర్‌లో కూలికి పోయిన నాయకులు
- కంకులు ఏరినందుకు పదివేలు ఇచ్చిన రైతు

సిద్దిపేట, మార్చి 31 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): బీఆర్‌ఎస్ రజతోత్సవ సభకు తరలివెళ్లేందుకు పార్టీ అభిమానులు, కార్యకర్తలు వినూత్న రీతిలో సిద్ధమవుతున్నారు. ఈ నెల 27న హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు తరలి వెళ్లేందుకు ఉత్సాహం చూపుతున్న మహిళలు ఎవరి తొవ్వ ఖర్చులు వారే సమకూర్చుకుంటున్న దృశ్యం సిద్దిపేట జిల్లాలో కనిపిస్తున్నది. సోమవారం సిద్దిపేట జిల్లా మానకొండూర్ నియోజకవర్గం బెజ్జంకి మండలం లక్ష్మీపూర్ గ్రామంలో బీఆర్‌ఎస్ పార్టీ మహిళా నేతలు, మాజీ మహిళా ప్రజాప్రతినిధులు › 5వ పేజీలో



## బీఆర్‌ఎస్ కార్యకర్త దారుణ హత్య › 5

సంగారెడ్డి జిల్లా కల్హేర్‌లో చంపిన దుండగులు

ఇద్దరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

హరిసింగ్‌ది రాజకీయ హత్యే: భూపాల్‌రెడ్డి

• నీళ్లందక ఎండిన పంట

## రైతు ఆత్మహత్య

పెట్టుబడులు దక్కక మీదపడ్డ అప్పులు

కామారెడ్డి జిల్లా పొందుర్తిలో విషాదం › 5

ఇప్పటికి రాలిన మట్టిపూలు **467**



## ఇక ఇన్‌స్టంట్ బీర్ కేఫ్‌లు!

### మైక్రోబ్రూవరీలకు సర్కార్ ఏర్పాట్లు

- నగరంలో ప్రతి 5 కిలోమీటర్లకు.. జిల్లాల్లో 30 కిలోమీటర్లకు ఒకటి!
- సగటున 13 వేల మందికో కేఫ్.. హెచ్‌ఎండీఏ పరిధిలో 100 కేఫ్‌లు
- అనుమతించే యోచనలో ప్రభుత్వం.. ఎక్సైజ్ నిబంధనలకు సవరణలు

హైదరాబాద్, మార్చి 31 (నమస్తే తెలంగాణ): సర్కారు గల్లా పెట్టె ఫుల్లుగా నింపుకోవటానికి మరో బీరు పథకాన్ని అమల్లోకి తెస్తున్నది. ఇన్‌స్టంట్ కాఫీ షాపుల తరహాలో రాష్ట్రంలో ఇన్‌స్టంట్ బీర్ కేఫ్‌ల ఏర్పాటుకు కసరత్తు పూర్తిచేసింది. నగరంలో ప్రతి 5 కిలోమీటర్ల దూరంలో, గ్రామీణ జిల్లాలు, పట్టణ ప్రాంతాల్లో ప్రతి 30 కిలో మీటర్లకు ఒకటి చొప్పున మైక్రో బ్రూవరీల ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని నిర్ణయించింది. ఈ మేరకు ఎక్సైజ్ కమిషనర్ కార్యాలయం › 6వ పేజీలో